క్లుప్తంగా

ఎల్‌ఓసీ అందజేత

మల్హర్: మండలంలోని పెద్దతూండ్ల గ్రామానికి చెందిన జనార్దన్ గుండెకు సంబంధించిన వ్యాధితో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చుల నిమిత్తం మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును కుటుంబ సభ్యులు సంప్రదించగా సీఎంఆర్ ఎఫ్ ద్వారా రూ.1లక్ష మంజూరు చేయించారు. ఈమేరకు శ్రీధర్‌బాబు హెల్త్ టీం సభ్యుడు మంగళవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుటుంబ సభ్యులకు అందజేశారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు..



మహదేవపూర్: మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మంగళవారం సర్పంచ్ శ్రీపతిబాపు సీఎంఆర్‌ఎఫ్ చెక్కును లబ్ధిదారుడికి పంపిణీ చేశారు. మండల కేంద్రానికి చెందిన అల్లం అకాశ్‌కు రూ.15,500 విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు కాగా బీఆర్‌ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు అలీమ్, మహేష్, శీలం గట్టయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

సీత్లాభవాని వేడుకలు



మహాముత్తారం: మండలంలోని ప్రేమ్‌నగర్ గ్రామంలో లంబాడీలు తమ ఆరాధ్య దైవమైన సీత్లాభవాని వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం గిరిజనులు గ్రామ సమీపంలోని అడవిలోకి వెళ్లి అందరం సంతోషంగా ఉండాలని కోరుకుంటూ సీత్లాభవానికి మొక్కులు చెల్లించారు. అనంతరం మహిళలు, యువకులు సాంప్రదాయ దుస్తులతో దాండియా ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు చర్యలు



మల్హర్: మండలంలోని నాచారం గ్రామంలో విద్యుత్ సరఫరాకు సిబ్బంది పనులు చేపట్టారు. మంగళవారం గ్రామంలో పలుచోట్ల విద్యుత్ తీగలు సరిచేసి విద్యుత్‌సరఫరా పునరుద్ధరించారు.

వాట్సాప్ గ్రూపులపై పోలీసుల నజర్

కాళేశ్వరం: వాట్సాప్, సోషల్ మీడియా పోస్టులపైన పోలీసు, సైబర్‌పోలీసుల నజర్‌తో పాటు నిఘా ఎప్పటికప్పుడు ఉంటుందని కాళేశ్వరం ఎస్సై జే.లక్ష్మణ్‌రావు మంగళవారం ప్రకటనలో హెచ్చరించారు. ప్రతీ గ్రామానికి నియమించ బడిన వీపీఓ(విలేజ్ పోలీస్ ఆఫీసర్) నిఘా ఉంటుందని తెలిపారు. వీపీఓలుగా జి.రాజేశం మెట్‌పల్లి, బీరసాగర్, హెచ్ కనుకయ్య కాళేశ్వరం, ఏ.బాల్‌సింగ్ అన్నారం, ఏ.రమేష్ పలుగుల, కుంట్లం, ఎం ఆరజేందర్, రవీందర్ మద్దులపల్లి గ్రామాలకు వారిని నియమించినట్లు ఎస్సై తెలిపారు. యువత వాట్సాప్, సోషల్ మీడియా గ్రూపుల్లో అనుచిత వ్యాఖ్యలు, అసభ్య పదజాలం, ఒకరిపై దూషణ, విద్వేషకరమైన వ్యాఖ్యలు, ఎవరినైన ఉద్దేశించి తప్పుగా ఫొటోలు పెడితే గ్రూప్ అడ్మిన్ త్వరగా తొలిగించాలన్నారు.

కొనసాగుతున్న సమ్మె



మొగుళ్లపల్లి: పంచాయతీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేస్తున్న మంగళవారం 27వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు బైరగోని కుమారస్వామి మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బందిని పర్మనెంట్ చేయాలని సిబ్బంది వేతనాల కోసం ప్రత్యేక గ్రాంటు కేటాయించాలన్నారు. జీఓ 51ను సవరించి మల్టీవర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. మ్యాదరి రమేష్, జగన్నాథం, శ్రీరాం కృష్ణయ్య, వెంకటేష్, సుధాకర్, కొమురయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

టేకుమట్ల: వర్షాలకు మండలంలోని కుందనపల్లిలో ఎస్సీ కాలనీ పూర్తిగా జలదిగ్బంధమై తీవ్ర ఇబ్బందులను పడుతున్న కాలనీ వాసులకు మంగళవారం నేరేడుపల్లికి చెందిన కాసగాని రాజు, నర్సంపేట మండలం ముత్తోజీపేటకు చెందిన దిడ్డి రాజశేఖర్‌ల సహకారంతో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు ఆధ్వర్యంలో బియ్యం, దుప్పట్లతో పాటు 10రకాల నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, నాయకులు పంజాల రవి, తిరుపతి, స్వామి, శ్రీనివాస్‌రావు, రాజేశం, సురేష్, పొన్నం సాంబయ్య, సాంభమూర్తి, గుండ శ్రీధర్, ప్రశాంత్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: వరద బాధిత గ్రామాలకు ఐదు కిలోమీటర్ల ట్రాక్టర్‌లో పీసీసీ సభ్యుడు గండ్ర సత్యనారాయణరావుతో పాటు నాయకులు వెళ్లి బాధితులను మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మండలంలోని వెంచరామి గ్రామ శివారు కుర్మపల్లి గ్రామంలో బాధితులను కలిసి వారికి హైదరాబాద్‌కు చెందిన దాతలు కాసగాని రాజు, దిడ్డి రాజశేఖర్ బృందం సహకారంతో సత్యనారాయణ నిత్యావసర సరుకులు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, మండల నాయకులు మూల శంకర్‌గౌడ్, గజ్జి రవి, ఏకు రవీందర్, నక్క భాస్కర్, కచ్చు మల్లేష్, స్వామి, శ్రీనివాస్, రాజేందర్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



టేకుమట్ల: సరుకులు అందజేస్తున్న సత్యనారాయణరావు

చిట్యాల: మండలంలోని చైన్‌పాక గ్రామానికి చెందిన 12 మంది వరద బాధితులకు అదే గ్రామానికి చెందిన తోటి గ్రామస్తులు 19 రకాల నిత్యావసర సరుకులు మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పల్లె రమణారెడ్డి, శ్రీనివాస్, ములుకోజు సమ్మయ్య, తిరుపతి రెడ్డి, బానోత్ సీతారాం నాయక్, సరోత్తం రెడ్డి రామస్వామి, స్వామి, సుమన్, అశోక్‌రెడ్డి, సదాశివరెడ్డి పాల్గొన్నారు.

వెంచరామిలో..

మండలంలోని వెంచరామి గ్రామస్తులు ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఇళ్లలో నీరు చేరి ఇంట్లోని వస్తువులు తడిసిపోయాయి. దీంతో ఆల్ ఇండియా భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన కాసు సురేష్ చేతుల మీదుగా 15 మంది బాధితులకు వంట సామగ్రి, దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కాసు కుమార్, వెంకటేష్, దాసరి అనిల్, రాజు, నాగుల రాజేందర్, మేకల శ్రావన్, సందీప్, స్వామి, మాధయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత

మల్హర్: వరదల కారణంగా నష్టపోయిన గ్రామస్తులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షాలతో మండలంలోని మల్లారం, చిన్నతూండ్ల, పీవీనగర్ గ్రామాల్లో నది ఒడ్డున ఇళ్లకు వరద నీరు చేరి కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయని తెలిపారు. మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు నష్టపోయిన కుటుంబాలకు బియ్యాన్ని అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య, ఎంపీటీసీ ఆవిర్నేని ప్రకాశ్‌రావు, గడ్డం క్రాంతి, నేరుడు కొమ్మ రాజేశ్వర్‌రావు, బండ కిషోర్‌రెడ్డి, మురళి, లింగయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల: చైన్‌పాకలో..



వెంచరామిలో..



మల్హర్‌లో..

నష్టపోయిన రైతులను ఆదుకుంటాం..

మల్హర్: వరద కారణంగా నష్టపోయిన రైతులను, ప్రజలను అన్ని విధాల ఆదుకుంటామని బీఆర్‌ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జ్, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మండలంలోని తాడిచెర్ల, మల్లారం, చిన్నతూండ్ల శివారులోని కొట్టుకపోయిన పంట పొలాలు, ఇసుక మేటలు నిండిన పొలాలను భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్‌లతో కలసి మంగళవారం పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మధు మాట్లాడుతూ.. మానేరు పరివాహక ప్రాంతాల్లోని సుమారు 2800 పైచిలుకు పంట పొలాల్లో ఇసుక మేటలు చేరినట్లు వ్యవసాయ అధికారులు అంచాన వేసినట్లు పేర్కొన్నారు. ఇళ్లల్లోకి వరద నీరు చేరి వంట సామగ్రి, ఎలక్ట్రికల్ వస్తువులు చెడిపోయి ప్రజలు రూ.లక్షల్లో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన వివారలను అధికారులు ఇప్పటికే అంచాన వేశారని తెలిపారు. అలాగే పూర్తి స్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వివరించారు.



తాడిచెర్ల మానేరును పరిశీలిస్తున్న పుట్ట మధు, జక్కు శ్రీహర్షిణి

ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మల్క ప్రకాశ్‌రావు, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు గోనె శ్రీనివాసరావు, మండల యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్, మండల నాయకులు కోట రవి, తాజోద్దిన్, ఎంపీటీసీ రావుల కల్పన మొగిళి, మండల అధికార ప్రతినిధి, కాళేశ్వర దేవస్థాన డైరెక్టర్ బండి రాజయ్య, మంథని మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేశ్వర్‌రావు, మల్లేష్, సమ్మయ్య, నాగేశ్వర్‌రావు, సుమన్, సదానందం, రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక



ప్రజా వేదిక నిర్వహిస్తున్న అధికారులు

మహాముత్తారం: మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం అధికారులు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో 1-6-2021 నుంచి 31-3-2023 వరకు మండలంలో చేపట్టిన పనులను 13వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రజా వేదికలో 24గ్రామపంచాయతీలకు గాను 16 గ్రామపంచాయతీల్లో చేపట్టిన పనుల వివరాలను మంగళవారం అర్ధరాత్రివరకు సేకరించారు. ఇంకా 8 పంచాయతీల్లో చేపట్టిన పనుల వివరాలను తెల్సుకోవాల్సి ఉంది. ఇప్పటి వరకు గ్రామాల్లో పనుల వివరాల్లో జరిగిన అవక తవకలపై కొంతమంది ఈజీఎస్ సిబ్బందికి, పంచాయతీ కార్యదర్శులకు నోటీసులు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రత్నం సుభద్ర, జెడ్పీటీసీ లింగమల్ల శారద, డీఆర్‌డీఓ అవినాశ్, ఏడీవీసీ రుబీన, ఎంపీడీఓ పెద్ది అంజనేయులు, రవీంద్రనాథ్, ఏపీఓలు కుమారస్వామి, సునీత, పంచాయతీ కార్యదర్శులు, ఉపాదిహామీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

తల్లిపాలతోనే పిల్లలకు ఆరోగ్యం



మొగుళ్లపల్లి: అవగాహన కల్పిస్తున్న మండల వైద్యాధికారిని నాగరాణి



పలిమెలలో..



రేగొండలో అవగాహన కల్పిస్తున్న రమాదేవి

మొగుళ్లపల్లి: తల్లిపాలలు తాగడం వల్లనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని మండల వైద్యాధికారిని డాక్టర్ నాగరాణి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండలంలోని అన్ని సబ్ సెంటర్ల నుంచి వచ్చిన గర్భిణులకు, బాలింతలకు తల్లిపాల ఆవశ్యకతను వివరించారు. తల్లిపాలు తాగడం వల్ల పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి లభిస్తుందని, తల్లి బిడ్డల అనుబంధం పెరుగుతుందన్నారు. తల్లికి బ్రెస్ట్ కేన్సర్ వ్యాధులు రాకుండా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ దయామణి, స్టాఫ్ నర్స్‌లు సరిత, భాగ్యలక్ష్మి, ఏఎన్‌ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

టేకుమట్ల(రేగొండ): తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యమని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమాదేవి అన్నారు. మంగళవారం రేగొండ మండలంలోని రామన్నగూడెం తండాలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ బుర్ర సరస్వతీ ఆధ్వర్యంలో పోతపాలు వద్దు-తల్లిపాలే ముద్దు అంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డకు తల్లిపాలు పట్టించడం వల్ల రోగ నిరోధక శక్తి వృద్ధి చెంది ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఉపాధ్యాయులు కామిడి సతీష్‌రెడ్డి, కుసుమ వెంకన్న పాల్గొన్నారు.

పలిమెల: మండంలంలోని నీలంపల్లిలో మంగళవారం అంగన్‌వాడీల అధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేగ నరేష్, అంగన్‌వాడీలు ఆది లక్ష్మి, కమల, తదితరులు పాల్గొన్నారు.

కుదురుపల్లిలో వైద్యశిబిరం




విద్యార్థునులకు అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది

మహదేవపూర్: మండలంలోని కుదురుపల్లి గ్రామంలో కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులను అందజేశారు. అనంతరం మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కండ్ల కలక గురించి విద్యార్థునులకు అవగాహన కల్పించారు. డాక్టర్ సుస్మిత, సర్పంచ్ కోట లక్ష్మి సమ్మయ్య, హెల్త్ అసిస్టెంట్ రాజరమణయ్య, ఎఎన్‌ఎం హెమలత, వార్డెన్ శైలజ, టీచర్లు స్వాతి, రమేష్, జైపాల్, శైలజ, మాధవి, రుద్ర, మల్లేశ్వరి పాల్గొన్నారు.

తగ్గుతున్న గణపసముద్రం చెరువు మత్తడి

గణపురం: వారం రోజుల క్రితం భారీ వర్షంతో గణపసముద్రం చెరువు మత్తడి రాత్రికి రాత్రే పెద్ద ఎత్తున పడింది. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో అతి పెద్ద చెరువులలో ఒక్కటైన గణపసముద్రం చెరువు మత్తడి, కట్ట తెగిపోతుందని ప్రజలు భయాందోళనకు గురయ్యారు. గణపసముద్రం చెరువు కట్ట తెగితే అప్పటికే కొట్టుక పోయిన మోరంచపల్లి గ్రామంతో పాటు మండలంలోని పలు గ్రామాలు పూర్తిగా కొట్టుకపోయే పరిస్థితి నెలకొంది. కాని కొద్ది రోజులుగా వర్షం తగ్గుముకం పట్టడంతో గణపసముద్రం మత్తడి కేవలం ఒక్క ఫీటుతో మాత్రమే పోస్తుంది. మండలంలో ఉధృతంగా ప్రవహించిన మోరంచవాగు ప్రవాహం కూడ పూర్తిగా తగ్గ మొఖం పట్టింది.



తగ్గిన గణపసముద్రం మత్తడి ఉధృతి

అటవీ గ్రామాల్లో ముమ్మర తనిఖీలు



మహాముత్తారం: గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై సుధాకర్



కాళేశ్వరంలో..



కాటారం: కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎస్సై

మహాముత్తారం: మావోల వారోత్సవాల సందర్భంగా మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకు ముదస్తు చర్యలో భాగంగా పోలీసులు అటవీ గ్రామాల్లో ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు. మంగళవారం మహాముత్తారం మండలంలోని నిమ్మగూడెం, పెగడపల్లి, యమన్‌పల్లి గ్రామాల్లోని ప్రధాన రహదారుల్లో వాహనాలు తనిఖీ చేపట్టారు. అనుమానితులను విచారించి వదిలేశారు. అనంతరం బోరగూడెం గ్రామంలో కార్డన్‌సెర్చ్ నిర్వహించి ప్రధాన కూడలీలో గ్రామస్తులతో మాట్లాడారు. గ్రామాల్లోకి ఎవరైన కొత్త వ్యక్తులు వస్తే ఆశ్రయం కల్పించవద్దని సూచించారు. యువత గుడుంబా, గుట్కా, గంజాయిలాంటి మత్తు పదార్థాలకు అలువాటు పడి విలువైన జీవితాన్ని నశనం చేసుకోవద్దని సూచించారు. ఎస్సై వెంట సీఆర్పీఎఫ్, సివిల్ స్పెషల్‌పార్టీ పోలీస్‌లు తదితరులు ఉన్నారు.

పలిమెల: మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో మంగళవారం మండలంలోని పలు చోట్ల పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. మావోయిస్టుల ముఖ చిత్రాలతో వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్సై అరుణ్ మాట్లాడుతూ.. పోస్టర్లలోని మావోయిస్టులపై ఉన్న నగదు రివార్డు వివరాలను గ్రామస్తులకు వివరించారు. ఎవరైనా సమాచారం అందిస్తే నగదు బహుకరిస్తామని, అలాగే వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. గ్రామాల్లో అనుమానితులు ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, మావోయిస్టులకు సహకరించడం లేదా ఆశ్రయం కల్పించడం చట్టరీత్యా నేరమని ఇందుకు కఠిన శిక్షణ ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

చిట్యాల: మండలంలోని అన్ని గ్రామాల కూడలీల వద్ద మావోయిస్టు వ్యక్తులు ఉన్న వాల్‌పోస్టర్‌లను చిట్యాల పోలీసులు మంగళవారం అంటించారు. పోస్టర్‌లో ఉన్న వ్యక్తుల వారు ఎక్కడైన కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని ఎస్సై రమేష్ పేర్కొన్నారు. 100 లేదా, పోలీస్ స్టేషన్ నంబర్ 8712658112 కు కాల్ చేయాలని ఎస్సై తెలిపారు.

కరపత్రాల పంపిణీ

కాటారం: మావోయిస్టు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల నేపథ్యంలో జిల్లాలో పలు ప్రాంతాల్లో మావోయిస్టుల సంచారం ఉందనే సమాచారం మేరకు జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాలతో మండల పోలీసులు అప్రమత్తమయ్యారు. మావోలు గ్రామాల్లో సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరుతూ మంగళవారం కాటారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఎస్సై అభినవ్ ఆధ్వర్యంలో మావోల ఫొటోలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఎస్సై వెంట సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది ఉన్నారు.

కాళేశ్వరంలో..

కాళేశ్వరం: తెలంగాణ,మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దుల్లో పోలీసులు మంగళవారం ముమ్మర తనిఖీలు చేపట్టారు. కాళేశ్వరం అంతరాష్ట్ర వంతెన సమీపంలో వాహనాల తనిఖీలను ఎస్సై లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో చేశారు. ఆర్టీసీ బస్సుల్లో సోదాలు చేశారు. సివిల్, డిస్ట్రిక్‌గార్డు పోలీసులు ఉన్నారు.

మహదేవపూర్‌లో..

మహదేవపూర్: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో సీఐ కిరణ్ ఆధ్వర్యంలో మంగళవారం మవోయిస్టుల ఫొటోలతో కూడిన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్సైలు రాజ్‌కుమార్, భావనిసేన్ ఉన్నారు.

టీకాలు వేయించాలి



కాటారం: వర్షాకాలంలో పశువులకు సోకే గాలికుంటు వ్యాధి నివారణ కోసం తప్పనిసరిగా వ్యాధి నివారణ టీకాలు వేయించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రంగారావు తెలిపారు. కాటారం మండలం బస్వాపూర్‌లో మంగళవారం టీకాలు వేశారు. అనంతరం డాక్టర్ రంగారావు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి సోకకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రైతులకు సూచించారు. గ్రామంలో 80 గేదెలు, 10 ఎద్దులకు టీకాలు వేసినట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ రాకేశ్ శర్మ, డాక్టర్ అభిషేక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు చింతల సుధాకర్, రఘువీర్ పాల్గొన్నారు.

వెట్టిచాకిరి చేయించుకుంటే కఠిన చర్యలు

కాటారం: అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని వ్యాపారులు, దుకాణదారులు ఎవరైనా ప్రజలతో వెట్టిచాకిరి చేయించుకుంటే కఠినచర్యలు తప్పవని జిల్లా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వినోద హెచ్చరించారు. కాటారం మండలం గంగారం క్రాస్‌లోని వైన్స్‌లో కొంతకాలంగా ఇతర రాష్ట్రానికి చెందిన మతిస్థిమితం లేని వ్యక్తికి జీతం ఇవ్వకుండా పని చేయించుకుంటున్నారనే ఫిర్యాదులు అందడంతో మంగళవారం విచారణ చేపట్టారు. షాపులోని సీసీ కెమెరా పుటేజీలను పరిశీలించారు. అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వెంట కాటారం ఆర్ఐ వెంకన్న ఉన్నారు.



షాపులో సీసీ కెమెరాల పుటేజీని పరిశీలిస్తున్న వినోద

నేడు అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్

మహదేవపూర్: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రస్తుత ఎంపీపీ రాణిబాయిపై నేడు(బుధవారం) అవిశ్వాస తీర్మానంపై ఓటంగ్ జరుగుతుందని ఎంపీడీఓ మంగళవారం పేర్కొన్నారు. ఆర్డీఓ రమాదేవి పాల్గొంటారని ఉదయం 11 గంటలకు ఓటంగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

జిల్లా ఉత్తమ పంచాయతీ కార్యదర్శి శారద

టేకుమట్ల: సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షుడు చర్లపెల్లి వెంకటేశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని పంగిడిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి శారదను జిల్లా ఉత్తమ పంచాయతీ కార్యదర్శి గుర్తిస్తూ గ్రామ పంచాయతీలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ.. ఉద్యోగ ధర్మం పాటిస్తూ గ్రామ అభివృద్ధికి పాల్పడుతున్న వారిని గుర్తిస్తున్నామని అందులో భాగంగానే శారద సేవలను గ్రామంలో గుర్తించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాజనర్సు, కొమురయ్య పాల్గొన్నారు.



శారదను సన్మానిస్తున్న వెంకటేశ్వర్‌గౌడ్